తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
16 మార్చి 2026
పేజీలు : 12
Follow :

# దళారులకు అమ్మి మోసపోవద్దు

- రాష్ట్ర ఎక్సైజ్, పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- పప్పు శనగ కొనుగోలు కేంద్రం ప్రారంభం
- సీసీ రోడ్ల పనులకు భూమి పూజ



చిన్నంబావి మార్చి 15 జనం సాక్షి చిన్నంబావి మండల కేంద్రంలోని కొప్పునూరు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పప్పు శనగ కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొని కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ మార్క్ ఫైడ్ వారి సౌజన్యంతో పప్పు శనగ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. రైతులందరూ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తమ పంటలను దళారులకు అమ్మి మోసపోవద్దని తెలియజేశారు. రైతులు పండించిన శనగ పంటను ప్రభుత్వం ప్రకటించిన 5875 మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో నాణ్యత ప్రామాణాలను పాటించడం ముఖ్యమని తేమ 14 శాతం లోపలే ఉండాలన్నారు. కొనుగోలు పూర్తయిన 15 రోజుల్లోనే రైతుల ఖాతాలోకి నగదును జమ చేస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.

**సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన**

కొప్పునూరు అలాగే పెద్ద మారు గ్రామాలలో నూతనంగా వేస్తున్నటువంటి సిసి రోడ్లకు మంత్రి జూపల్లి కృష్ణారావు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ సిసి రోడ్లను నాణ్యతగా వేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాభివృద్ధి జరుగుతుందని గ్రామ ప్రజలకు మౌలిక మిగతా4లో



# పరిశుభ్రత ప్రతిఒక్కకీ బాధ్యత

మంత్రి వాకిటి శ్రీహరి
జడ్చర్ల ఏరియా ఆసుపత్రిలో ఫ్లోర్ క్లీనింగ్ చేసిన మంత్రి
పాల్గొన్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి
కలెక్టర్ ఖుష్బూ గుప్తా మిగతా7లో



# రంజాన్ మాసం పవిత్రమైనది

- సోదరభావంతో ఉగాది, రంజాన్ పండుగలు జరుపుకోవాలి
- మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి

వనపర్తి బ్యూరో మార్చి 15 జనం సాక్షి
ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మాజీ ఎం.పి, బిఆరెస్ పొలిట్ బ్యూరో సభ్యులు రావుల. చంద్రశేఖర్ రెడ్డి, ఉపవాస దీక్ష పరులకు13 మజీదులు స్వయంగా తిరిగి మత పెద్దల ఆశీషులు తీసుకొని పండ్ల పంపిణీతో "ఇఫ్తార్ విందు"ఇచ్చారు. మత పెద్దలు ప్రతి సంవత్సరం అనవాయితీగా ,రావుల ఇఫ్తార్ విందు ఇవ్వడాన్ని హరిశిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. చివరిగా జామే మజీదులో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసారు. ఈ సందర్భంగా రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సమాజములో సకల జనులు సుఖసంతోషాలతో సౌభాగ్యంగా ఉండాలని, పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు కఠినమైన దీక్షలు చేస్తారని కొనియాడారు.
ఈ ఏడాది ఉగాది,రంజాన్ పండుగలు ఒకేసారి రావడం శుభసూచకమని పండుగలు ప్రజలలో ఐకమత్యాన్ని సోదర భావాన్ని పెంపొందిస్తాయి అని అన్నారు.హిందూ ముస్లిం సోదరులు రెండు పండగలు శాతియుతంగా ఐకమత్యంతో నిర్వహించుకుని మత సామరస్యాన్ని చాటాలని పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా రావుల.చంద్రశేఖర్ రెడ్డి ముందస్తుగా మిగతా7లో

# మున్సిపాలిటీలో నిర్లక్ష్యం పరాకాష్ట



మక్తల్, మార్చి 15 (జనంసాక్షి) మక్తల్ పట్టణ కేంద్రంలోని ఎన్ హెచ్ 167 నేషనల్ హైవేపై స్వామి వివేకానంద చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు స్ట్రీట్ లైట్లు లేక రాత్రి సమయంలో పూర్తిగా చీకటి రాజ్యమేలుతోంది. రాత్రి సమయంలో బస్సు దిగి ఇంటికి వెళ్లే ప్రజలు, అలాగే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాధారణంగా స్ట్రీట్ లైట్లు ఉన్నప్పటికీ రాత్రి సమయంలో బస్సు దిగి ఇంటికి వెళ్లేటప్పుడు కుక్కలు దాడి చేస్తాయేమో అని మిగతా7లో



# ఉప సర్పంచుల సంఘం మండల అధ్యక్షులుగా పోలే రాజు

ఉర్కొండ మార్చి 15, (జనం సాక్షి) మండల ఉపసర్పంచ్ ల సంఘం అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన పోలేరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పంచత్రాన్ని అందుకున్నారు. మండల కాంగ్రెస్ వర్కింగ్ అధ్యక్షులు ద్యాప నిఖిల్ రెడ్డి ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఎంపికైన పోలె రాజును తన క్యాంపు కార్యాలయంలో మిగతా7లో

## రాజ్యసభసభ్యుడు వేం నరేందర్ రెడ్డిని కలిసిన టాస్క్-సిఓఓ సుంకిరెడ్డి



కల్వకుర్తిరూరల్,మార్చ్ 15,(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్రం నుండి రాజ్యసభ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగతెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు, నూతనంగా రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైనవేం నరేందర్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి హార్దిక శు భాకాంక్షలు తెలిపినఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టాస్క్-సి ఓ రాఘవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వేం నరేందర్ రెడ్డిరాజ్యసభ సభ్యునిగా ఎన్నిక కావడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని,పార్లమెంట్‌లో తెలంగాణ ప్రజల సమస్యలను బలంగా వినిపిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తారని ఆకాంక్షించారు,అలాగే కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను వారి దృష్టికి తీసుకువెళ్లి, నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించాలని కోరడం జరిగింది.

## అమ్మపల్లి శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన రావుల చంద్రశేఖర్ రెడ్డి



వనపర్తి బ్యూరో మార్చి 16 జనం సాక్షి బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆకస్మికంగా మృతి చెందిన మాజీ సింగల్ విండో అధ్యక్షులు, అమ్మపల్లి మాజీ సర్పంచ్ విట్టా శ్రీనివాసరెడ్డి కుటుంబాన్ని మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించారు. ఆదివారం పెద్దమందడి మండలం అమ్మపల్లిలోని వారి నివాసానికి చేరుకున్న ఆయన, మృతుని చిత్ర పటానికి నివాళులర్పించారు. అనం తరం శ్రీనివాసరెడ్డి, భార్యాపిల్లలతో మాట్లాడి, వారిని ఓదార్చారు. శ్రీనివాసరెడ్డి మరణం గ్రామానికి, పార్టీకి పెద్ద నష్టమని. కుటుంబ సభ్యులు గుండె నిబ్బరంతో ఉండాలి, పార్టీ మీకు అన్ని విధాలా అండగా ఉంటుందని, ఆయన భరోసా ఇచ్చారు. ఈ పరామర్శలో మాజీ సర్పంచ్ పోతులపల్లి యాదయ్య సాగర్, కొత్తకోట బాలయ్య నాయుడు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరాటేలో సత్తా చాటిన చిన్నారి చార్వి

అయిజ జనం సాక్షి: అలంపూర్ తాలూకా అయిజ మున్సిపాలిటీ బ్రైట్ స్టార్ స్కూల్ గ్రౌండ్ లో మాస్టర్ శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో బెల్టు ప్రమోషన్లు సెలెక్ట్ అయిన చార్వి. జోగులాంబ గద్వాల జిల్లా టైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ మాస్టర్ షేక్షావలి ఆచారి చేతుల మీద యెల్లో బెల్ట్ ప్రమోషన్ అందుకున్న, చార్వి. అనంతరం జోగులాంబ గద్వాల జిల్లా టైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు షేక్షావలి ఆచారి మాట్లాడుతూ అతిపిన్న వయసులో బెల్టు ప్రమోషన్ కు సెలెక్ట్ కావడం, చాలా సంతోషం, ఇప్పుడున్న సమాజంలో పిల్లలు,టీవీలకి మొబైల్ కి అలవాటయ్యి రోజులు, ఇలాంటి స్పోర్ట్స్ గేమ్ కు రావడమే కాకుండా మెడల్స్ కొట్టడం చాలా సంతోషం. ఇలా చార్వి ను ఇన్స్పిరేషన్ తీసుకొని ముఖ్యంగా ఆడపిల్లలు, ముందుకు రావాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఇప్పుడు పెరిగే ఆడపిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్ చాలా ముఖ్యశీ. చార్వి , ముఖ్యంగా వాళ్ళ పేరెంట్స్ ను, కార్తీక్ గౌడ్ కళ ను పిల్లలకి స్పోర్ట్స్ మీద మీరు చేసే ఎంకరేజ్మెంట్ వల్లనే పిల్లలు ఈ స్థాయికి చేరుతారని చెప్పారు. పిల్లలు ఈ స్థాయికి చేరడానికి కారణమైన, మాస్టర్, కోచ్ నవదీప్ సాయి కు అభినందనలు తెలియజేశారు. బ్రైట్ స్టార్ స్కూల్ హెడ్మాస్టర్ ఎస్తేర్ , దివ్య జ్యోతి స్కూల్ డైరెక్టర్, తెలంగాణ టైక్వాండో , అసోసియేషన్ ప్రెసిడెంట్ మాస్టర్ శ్రీహరి , మాస్టర్ సుధీర్, కోచ్ మాస్టర్ నవదీప్ సాయి, మాస్టర్ గురుస్వామి, తదితులు పేరెంట్స్, పాల్గొన్నారు.



## నాలుగవ వార్డును ఆదర్శ వార్డు గా తీర్చి దిద్దుతా

కౌన్సిలర్ జైపాల్ రాథోడ్



తూప్రాన్ మార్చి 15 ( జనం సాక్షి): మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీలోని నాలుగో వార్డ్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మునిసిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తో కలిసి నాలుగో వార్డ్ కౌన్సిలర్ జైపాల్ నాయక్ పర్యటించారు. కమిషనర్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తే జరిమానా విధిస్తామని అందరూ బహిరంగ ప్రదేశాన్ని పరి శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. .నాలుగో వార్డ్ కౌన్సిలర్ జైపాల్ నాయక్ మాట్లాడుతూ మన వార్డు శుభ్రత శ్రీరామరక్షాన్ని వాడను శుభ్రంగా ఉంచుకొని మనమందరం ఆరోగ్యంగా ఉండాలని మున్సిపాలిటీలోని నాలుగో వార్డ్ ఆదర్శవార్డుగా తీర్చిదిద్దడానికి పనిచేస్తామని ప్రజలందరూ సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ భాగస్వాములుగా ఉండి వార్డు పరిసరాల ప్రాంతం పరిశుభ్రంగా ఉంచుకొని మన వార్డు మున్సిపాలిటీలోని ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేల పని చేద్దామని అందరి సాయ సహకారాలతో ముందుకు వెళ్దామని కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వసురాం తాండ లో ఆన్లైన్ సేవ కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ ముడావత్ విజయ రవి నాయక్



ఖిల్లా ఘనపురం 15, మార్చ్, (జనం సాక్షి): ఖిల్లా ఘనపురం మండల పరిధిలో ని వసురం తండా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆన్లైన్ మీసేవ కేంద్రాన్ని శనివారం సర్పంచ్ ముడావత్ విజయ రవి నాయక్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. అనంతరం కార్యదర్శి రాజు ఏర్పాటు చేసిన సమావేశం లో సర్పంచ్ విజయ రవి నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వచ్చిన తర్వాత ప్రజ పాలన తో ప్రజలకు చేరువైన సందర్భాన్ని గుర్తు చేస్తూ,తండావాసులకు అందుబాటులో ఉండే విధంగా వారి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ఈ ఆన్లైన్ సేవ ను ప్రారంభించమని ఇక నుండి నెలకు ఒకసారి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మీ సేవ కేంద్రన్ని ఏర్పాటు చేస్తాం అని సర్పంచ్ అన్నారు. ఆన్లైన్ సేవ కార్య క్రమాలు నిర్వహించి సహకరించిన మీ సేవ కేంద్రం ఘనపురం సెంటర్ హనుమంతు నాయక్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దిశ కమిటీ సభ్యులు ముడావత్ రవి నాయక్,పంచాయత్ సెక్రటరీ రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేస్తా : సర్పంచ్

శివ్వంపేట మార్చి 15 జనంసాక్షి : గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పారుస్తూ, అగ్రగామీగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ అరుణ సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. శివ్వంపేట మండలం సికింద్లాపూర్ గ్రామానికి చెందిన ఎర్ర శ్యామల సత్తయ్య దంపతులకు ప్రభుత్వం నుంచి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయింది. అయితే దంపతులిద్దరూ సకాలంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేశారు. మా గృహప్రవేశానికి రావలసిందిగా దంపతులిద్దరూ స్థానిక సర్పంచ్ అరుణ రెడ్డిని ఆహ్వానించగా, ఆమె ఉప సర్పంచ్ ఏనుగు ప్రభాకర్ రెడ్డి, వార్డు సభ్యులు వేలూరి అశోక్ లతో కలిసి వెళ్లి ఆదివారం ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. మాజీ సర్పంచ్ కాశ ఆంజనేయులు, నాయకులు రాజశేఖర్ గౌడ్, అశోక్ చారి యూత్ నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.



## ఘనంగా కాన్షీరామ్ 92వ జయంతి ఉత్సవాలు



మక్తల్, మార్చి 15 (జనంసాక్షి) రాజ్యాధికారమే మాస్టర్ కీ అట్టడుగు వర్గాల అన్ని సమస్యలకు రాజ్యాధికారమే మాస్టర్ కీ అని నిరూపించిన మహనీయుడు కాన్షీరామ్ జ్యోతిరావు పూలే బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసరి శ్రావణ్ కుమార్ అన్నారు. ఆదివారం మక్తల్ పట్టణ కేంద్రంలో మాన్యశ్రీ కాన్షీరామ్ 92వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసరి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజకీయ యవనికపై మాన్యశ్రీ కాన్షీరామ్ ఒక నిశబ్ద విప్లవాన్ని సృష్టించారు. అణగారిన వర్గాలకు ఆత్మగౌరవాన్ని ప్రసాదించడమే కాకుండా, వారిని పాలకులుగా మార్చిన ఘనత ఆయనది.

ఆయన చూపిన రాజకీయ మార్గం నేటికీ దేశవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తిదాయకం. రాజ్యాంగం కల్పించిన హక్కులను సంపూర్ణంగా వినియోగించుకోవడమే ఆయనకు మనం ఇచ్చే అసలైన నివాళి అన్నారు. రాబోయే కాలంలో ఆయన ఆశయాలను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తీసుకెళ్లి, సామాజిక మార్పు కోసం నిరంతరం కృషి చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంతలి ఆంజనేయులు, నజీర్, మాస్టర్, కావలి వెంకటేష్, వాకిటి నాని (రాకేష్), మంగలి రవికుమార్, బాలరాజ్, టింగిలి నరేష్ పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకుభూమి పూజ చేసిన సర్పంచ్



మల్దకల్ మార్చి 15 (జనంసాక్షి) మండల పరిధిలోని అమరవాయి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన 5 లక్షల సిసి రోడ్ పనులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం అమరవాయి గ్రామంలో సర్పంచు తుమ్ కృష్ణారెడ్డిసిసి రోడ్లకు భూమి పూజ చేశారు.భూమి పూజ చేసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. సర్పంచ్ తుమ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మల్దకల్ మండలం అమరవాయి గ్రామానికి ఉపాధి హామీ పథకం కింద 15 లక్షలు రూపాయల సిసి రోడ్లు మంజూరు అయినాయని వాటిని,ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలన్నారు.ఈ సిసి రోడ్లు గ్రామాల్లో వేయడం వల్ల గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని గ్రామాల్లో మంచి వాతావరణం పారిశుద్ధ్యం ఉంటాయని, ఈ గ్రామానికి భవిష్యత్తులో మరిన్ని సిసి రోడ్లు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అక్కడ ఉన్న గుత్తేదారును మంచి నాణ్యత తో కూడిన రోడ్డు వేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మేస్త్రి నాగన్న,రాజ్ కుమార్, డీలర్ తిమ్మారెడ్డి, మహేష్,నల్లన్న,కిష్టన్న, రామకృష్ణ,శ్రీపాదగౌడ్ తిమ్మన్న పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు భూమి పూజ



చిలప్ చేడ్,15మార్చి జనంసాక్షి : మండలంలోని అజ్జమర్రి గ్రామంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజు రెడ్డి గ్రామానికి సంబంధించిన సీసీ రోడ్డు కు గ్రామ సర్పంచ్ బేగరి యశోద బిక్షపతి ఆధ్వర్యంలో సిసి రోడ్డు పనుల కొరకు భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అజ్జమర్రి గ్రామానికి సిసి రోడ్డు సుమారుగా రూ. 9లక్షల రూపాయలతో మంజూరైనట్లు తెలియజేశారు. గ్రామంలో ప్రజా పాలన పల్లె ప్రగతి 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రధాన వీధులలో పిచ్చి మొక్కలు డ్రైనేజీ సిసి రోడ్ల ట్రాక్టర్ డోజర్ తో గ్రామ సర్పంచ్ యశోద బిక్షపతి ఆధ్వర్యంలో శుభ్రపరచడం జరిగింది అదేవిధంగా గ్రామానికి సంబంధించి సిసి రోడ్లు గాని డ్రైనేజీలు అవసరం మేరకు మంజూరు చేయిస్తానని అలాగే గ్రామానికి సంబందించి ఇందిరమ్మ ఇండ్లు 18 మంది పేదలకు కట్టివడం జరిగింది.

ఇంక ఆసక్తి గలవారికి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడం జరుగుతుందని అజ్జమర్రి గ్రామ అభివృద్ధికి గ్రామ సర్పంచి యశోద బిక్షపతి తో తను కూడా భాగస్వామిని అవుతానని అందుకు గ్రామంలోని ప్రతి కార్యకర్త కలిసికట్టుగా ఉండి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన అన్నారు. గ్రామ సర్పంచ్ బేగరి యశోద బిక్షపతి మాజీ సర్పంచ్ పరశురాం రెడ్డి గ్రామపార్టీ అధ్యక్షులు కొత్తకాపు శ్రీనివాస్ రెడ్డి సోమ్మకపేట సర్పంచ్ బెస్త దుర్గచలం గంగారం సర్పంచ్ సుధీర్ రెడ్డి రహీంగుడా సర్పంచ్ ఆనంద్ నాయక్ నాయకులు విశ్వాంబరస్వామి పాండరి రవీందర్ రెడ్డి పాపయ్య విట్టల్ గౌడ్ వెంకట్ రెడ్డి గంగరాములు నరేష్ మొగులయ్య కృష్ణ రాములు ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబ సభ్యుల పరామర్శించిన ఆవుల రాజిరెడ్డి

చిలప్ చేడ్,15మార్చి జనంసాక్షి :- మండల పరిధిలోని అజ్జమర్రి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లస్కరి సతీష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన రాజి రెడ్డి గతవారం రోజుల క్రితం లస్కర్ సతీష్ వాళ్ళ తల్లి గంగమ్మ మృతి చెందిన సంఘటన్ని తెలుసుకున్న నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజి రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చరు ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆపదలో ఉన్నటువంటి కార్యకర్తలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటుందని సతీష్ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి తమకు కార్యకర్తలము అందరము అండగా ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బేగరి యశోద బిక్షపతి గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ పరశురాం రెడ్డి రవీందర్ రెడ్డి పాపయ్య విట్టల్ గౌడ్ వెంకట్ రెడ్డి నరేష్ శేఖర్ సురేష్ రమేష్ గంగ రాములు కృష్ణ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్కాపూర్‌లో 392 స్వచ్ఛభారత్



తూప్రాన్ మార్చి 15 ( జనం సాక్షి): మండలం లోని మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో 392వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని మినీ పార్కులో లో చేపట్టడం జరిగింది. పార్కులోని ముళ్ల పొదలను, చెత్తాచెదారాన్ని తొలగించడంతో పాటు చీపుర్లతో ఊడ్చి శుభ్రపరిచారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులను పంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి సర్పంచ్ ఘనంగా సన్మానించారు.ప్రభుత్వ కార్యక్రమాలను తూచా తప్పకుండా నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు. ఉప సర్పంచ్ స్వామి, వార్డు సభ్యులు జిన్న కృష్ణ, మన్నె తిరుపతి, సరిత పరమేష్ గౌడ్ , ఫీల్డ్ అసిస్టెంట్ కనకరాజు, గోపాలమిత్ర అశోక్ ,మేకిన్ యువత,పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పదేళ్ల సేవలకు సింధు ఆదర్శ్ రెడ్డికి సత్కారం

రామచంద్రాపురం, మార్చి 15(జనం సాక్షి) : పటాన్‌చెరు నియోజకవర్గం భారతినగర్ డివిజన్ పరిధిలోని ఏం ఏ సి సొసైటీ కాలనీలో మాజీ కార్పొరేటర్ వి. సింధు ఆదర్శ్ రెడ్డి పదేళ్ల సేవలను పూర్తి చేసుకున్న సందర్భంగా నివాసితులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి హాజరయ్యారు. కాలనీ అభివృద్ధికి కార్పొరేటర్ గత రెండు పదవీ కాలాల్లో చేపట్టిన పలు పనులను నివాసితులు గుర్తు చేసుకున్నారు. ఎం ఎల్‌సి, సొసైటీ నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, దేవాలయం-కమ్యూనిటీ హాల్ కాంపౌండ్ వాల్, స్వంత నిధులతో గణేష్ స్టేజ్, పార్క్ అభివృద్ధి, ఎల్ఈడి లైట్లు, సెంట్రల్ మీడియన్, మంజీరా వాటర్ లైన్, బెంచీల ఏర్పాటు వంటి పనులు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా ఔట్‌లెట్ డ్రైనేజ్ లైన్, హరితహారం కింద మొక్కలు నాటడం, 32 మందికి ఆసరా పెన్షన్లు మంజూరు చేయించడంలో సహకరించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం 15 లక్షల వ్యయంతో బతుకమ్మ కుంట నిర్మాణం సహా పలు పనులు కొనసాగుతున్నట్లు తెలిపారు. యువత కోసం ఓపెన్ జిమ్, బ్యాడ్మింటన్ కోర్ట్ కూడా మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఏసి సొసైటీ జనరల్ సెక్రటరీ నందగోపాల్, డైరెక్టర్ సుబ్రమణ్యం, మాజీ డైరెక్టర్లు, యువత, మహిళలు పాల్గొన్నారు. నివాసి తులు కార్పొరేటర్ సేవలను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# దువా.. దివ్య ఔషధం..!

### చేతులెత్తి వేడుకుంటే నుదిటి రాత మారుతుంది - రంజాన్ మాసంలో దువాకు అత్యంత ప్రాధాన్యం

**దువా.. ఓ దివ్యౌషధం..సర్వరోగ నివారిణిలా సకల సమస్యలు పరిష్కరించగలిగే మహామంత్రం. అల్లా సన్నిధిలో ఎవరైతే చేతులెత్తి అల్లాను మనఃపూర్వకంగా వేడుకుంటారో అతని దువా తప్పక ఖుబూల్ అవుతుందని ( ఫలిస్తుం దని), సమస్య పరిష్కారమవుతుందని మౌల్వీలు పేర్కొంటారు రంజాన్ మాసంలో దువాకు అత్యంత ప్రాధాన్యం ఉంది. అద్దువావు ముఖల్ ఇబాదా' అని హదీస్ చెప్తుంది. దువా అన్ని ఇబాదత్ (దైవారాధనల) ప్రాణంలాంటిదని దీని అర్థం.**



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చు 15( జనం సాక్షి)**

**దువాలో స్వార్థం తగదు...**

దువాలో సర్వమానవాళి సంక్షేమం ఆకాంక్షించాలి. పక్కింట్లో పస్తులుంటున్నా పట్టించుకోకుండా పుష్టిగా భోంచేయడమనేది మహమ్మదీయుని లక్షణం కాదు. పొరుగువారికీ కొన్ని హక్కులుంటాయని, ఆ హక్కులను ప్రసాదించిన తరువాతే మన బాధ్యతలు నిర్వర్తించుకోవాల్సి ఉంటుందని ప్రవక్త అనేక సందర్భాల్లో ప్రభోదిం చినట్లు ఇస్లాం గ్రంథాలు చెప్తున్నాయి. తల్లిదం డ్రుల ఆయురారోగ్యాలు, అన్నాదమ్ములు, అక్కా చెల్లెళ్లు, బంధువులు, ఊరి ప్రజల మంచిని దువాలో కోరుకోవాలి. చుట్టూ ఉన్న సమాజం బాగున్నప్పుడే మానవతావాది మనస్సు కుదు టగా ఉంటుంది. ఆ దృక్పథంతోనే దువా చేయాలి. అందురూ బాగుండి, వారి పుణ్యం వల్ల తను, తన భార్య పిల్లలు కూడా బాగుండాలని కోరుకోవాలి అప్పుడే దువా వల్ల మనకు నిజమైన ప్రతిఫలం లభిస్తుంది.

**రంజాన్ నెలలోనే ప్రత్యేక దువా.......**

అల్లా..మాకు శ్రేష్టమైన భక్తిని ప్రసాదించు..మా మదిలో అలాంటి భావనలు ప్రేరేపించు..మమ్మల్ని అబద్ధాలు, చాడీలు, ఈర్ష్యాద్వేషాలు, మనస్పర్థలకు, తగవులకు దూరంగా ఉంచు.. మమ్మల్ని మార్గంలో దృఢసంకల్పంతో ఇస్లాం నడిచేలా చేయి.. ఆర్థిక ఇబ్బందులు, భయం, గగు ర్పాటు, అప్పులభారం నుంచి విముక్తి కలిగించు...రంజాన్ మాసాంతంలో వచ్చే లైలతుల్ ఖదర్ అనబడే అత్యంత విశిష్టమైన రాత్రిని సంపూర్ణంగా వినియోగించుకొని విశే షంగా దైవారాధనలు జరిపే భాగ్యం కలిగించు...మా జీవితంలో ఒక సారి హజ్ యాత్రకు వెళ్లే భాగ్యం కలిగించు...మా తప్పు లు మన్నించి మహమ్మద్ ప్రవక్త మార్గంలో నడుచుకునేలా సంకల్పం కలిగించు. ఆ చేతుల మీదుగా జామ్ కౌసర్ సేవించే భాగ్యం ప్రసాదించు...

**దువా నియమాలు....**

దువా చేసే సమయంలో దృష్టిని కిందకు పెట్టాలి. పవిత్ర మనస్సు, పూర్తి విశ్వాసంతో దువా చేయాలి. పరిశుభ్రంగా ఉండి వజూతో దువా చేస్తే సత్ఫలితం ఉంటుంది. ముఖాన్ని పడమటి వైపు ఉంచి (అంటే ఖిబ్లా వైపు) దువా చేస్తే మంచిది. అబద్ధాలు చెప్పరాదు. మోసం చేయరాదు. తల్లిదండ్రుల ఎడల నమ్రతతో ఉండాలి. దానధర్మాలు, దైవారాధనలు చేస్తుండాలి. నమాజు, రోజా, సత్ప్రవర్తనతో దువా చేయడం ద్వారా అల్లాను ప్రసన్నం చేసుకోగలిగితే అడిగినవన్నీ ప్రసాదించే అవకాశాలు లేకపోలేదు. ఉపవాస దీక్ష



పరుడి దువా మాదిరిగానే మక్కాలోని పవిత్ర హరం షరీఫ్ వద్ద హజ్ సమయంలో చేసే దువా కూడా తప్పకుండా ఫలిస్తుందన్నారు. తప్పులు పునరావృతం కాకూడదనే దృఢ సంకల్పంతో దువా చేస్తే అల్లా పాపాలను క్షమించేవేసి పునీతమైన కొత్త జీవితం ప్రసాదిస్తాడు.

# సికింద్లాపూర్ క్షేత్రంలో భక్తుల ప్రత్యేక పూజలు

శివ్వంపేట మార్చి 15 జనంసాక్షి: ఉమ్మడి మెదక్ జిల్లాలోనే దేదీప్యమానంగా వెలుగొందుతూ భక్తులు కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శివ్వంపేట మండలం సికింద్లాపూర్ గ్రామ శివారులో అటవీ ప్రాంతం కొండల మధ్య స్వయంభూగా వెలిసిన శ్రీలక్ష్మీ నృసింహస్వామి వారి జాతర బ్రహ్మోత్సవాలల్లో భాగంగా పదవ వారమైన ఆదివారం ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాలతో పాటు జంట నగరాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దేవాలయంలో స్వామివారి దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికీ పంచామృతాలతో అభిషేకం, అర్చన, వ్రత మండపంలో దంపతుల వారీగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను పెద్దసంఖ్యలో ఆచరించారు. అంతకుముందు భక్తులు కోనేరులో పుణ్య స్నానాలు ఆచరించి, స్వామి వారికీ తల నీలాలు సమర్పించి, కొండపై ఉన్న దేవాలయానికి కాలినడకన చేరుకొని అక్కడ కూడా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. మరికొందరు భక్తులు కొండపైన, అలాగే కింది దేవాలయం స్వామి వారికీ ఒడి బియ్యం పోసి వారి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ జాతర వేడుకల సందర్భంగా ఆలయ పరిసరాలతో



పాటు చుట్టూ పక్కాల ప్రాంతాలు, గుండం వద్ద శుచిశుభ్రత పనులు, కొండపై దేవాలయానికి భక్తులు నేరుగా చేరుకునేలా దేవస్థానం వారు తగు ఏర్పాట్లు చేశారు. కుటుంబ సమేతంగా తరలివచ్చిన భక్తులు దేవాలయంలో లక్ష్మీ సమేత నరసింహుడిని దర్శించుకున్న తర్వాత భక్తులు ఆలయ పరిసరాల్లో వంటమార్పు చేపట్టి సామూహిక వన భోజనాలు చేశారు. క్రింది దేవాలయంలో వద్ద భక్తులకు అసౌకర్యాలు కలగ కుండా దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి శశిధర్, ఆలయ ప్రధాన పూజారి ధనుంజయశర్మ, అర్చకులు విద్యాకర్ చారి, జూనియర్ అసిస్టెంట్ నర్సింహారెడ్డి, నాయకులు, పూజారులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## దళారులకు అమ్మి మోసపోవద్దు

సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫైడ్ మేనేజర్ చంద్రమౌళి, పిఎసిఎస్ పర్సనల్ ఇంచార్జ్ డీకే నాయక్, మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్, పిఎసిఎస్ సీఈవో నాగరాజు, గ్రామ సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ బీచుపల్లి యాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నర్సింహారెడ్డి, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ విద్యాసాగర్ రావు, సీనియర్ నాయకులు చిదంబర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, ఉప సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, జ్యోతి గౌడ్, తేజ రెడ్డి, వెంకటేష్, రాజ్ కుమార్, సుధాకర్, విభీషన్ యాదవ్, ఆయా గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాలకు మహేశ్ గుప్తా ఆర్థిక సహాయం



శివ్వంపేట మార్చి 15 జనంసాక్షి : ఎవరికి ఏ ఆపద కలిగిన తాను ఉన్నానని భరోసానిచ్చే మాజీ జెడ్పిటిసి పబ్బా మహేశ్ గుప్తా మరోసారి తన ఉదారావాద హృదయాన్ని చాటుకున్నారు. శివ్వంపేట మండలం పోతులబోగూడ గ్రామానికి చెందిన కుమ్మరి సాయి కుమార్ ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి పబ్బా మహేశ్ గుప్తా ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, సొంత డబ్బులు 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన కూల్చెల్మే పోచయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి, ఆ కుటుంబాన్ని కూడా పరామర్శించి, ఆయన సొంత నిధుల నుండి మరో 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, నాయకులు పత్రాల పెంటాగౌడ్, పత్రాల ప్రశాంత్ గౌడ్, పందుల వెంకటేష్, గద్దెబాబు, చాకలి రవి, పత్రాల స్వామి, మెట్టు బాబు, రాకేష్, చాపల రాజు, వినయ్, ఆకాష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## గ్రామంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

– సర్పంచ్ సోమిరెడ్డి నరేష్ రెడ్డి

నంగునూరు, మార్చ్ 15, (జనం సాక్షి) : నంగునూరు మండలం మైసంపల్లి మైసంపల్లి గ్రామంలో ఎండాకాలం దృశ్య నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని నల్లాల బోర్ నుంచి బీసీ కాలనీ లోని ఓవర్ హెడ్ ట్యాంక్ కి కొత్త పైపుల ద్వారా కనెక్షన్ ఇవ్వడం జరిగింది, ప్రస్తుతం ట్యాంకులో బోర్ ద్వారా వాటర్ పోయించడం జరుగుతుంది. గ్రామంలో ప్రతి కాలనీలో ఎలాంటి నీటి సమస్య లేకుండా చేయడం జరుగుతుందని , గ్రామ అభివృద్ధి కి అహర్నిశలు కృషి చేస్తానని గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని సర్పంచ్ సోమిరెడ్డి నరేష్ రెడ్డి అన్నారు.



## ఫింగర్ ప్రింట్ డివైస్‌తో నేరాల అదుపు : ఎస్సై

నారాయణపేట మార్చి 15(జనం సాక్షి): నారాయణపేట జిల్లా కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, అనుమానిత వ్యక్తులను పాత నేరస్తుల ను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు హనుమంత్, అశోక్ లు ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు నారాయణ పేట బస్టాండ్, ప్రధాన చౌరస్తాలలో, బ్యాంకుల వద్ద నారాయణ పేట పోలీసులు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానా స్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి,



ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిముద్రలు సేకరిం చి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటు వంటి అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంట నే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పులిమామిడి మమత రాజు ఘన సన్మానం



సదాశివపేట మార్చి 15(జనం సాక్షి) పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు దంపతులను ఘనంగా సన్మానించారు. సమాజ సేవలో భాగంగా వారు చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ ఆలయ కమిటీ సభ్యులు వారికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, పులిమామిడి మమత--రాజు దంపతులు ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా సదాశివపేట పట్టణ అభివృద్ధి, సామాజిక కార్యక్రమాల్లో వారి భాగస్వామ్యం ప్రశంసనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మాశెట్టి ప్రకాశం గుప్తా, కార్యదర్శి పురం సుధాకర్ గుప్తా, కోశాధికారి తాటికొండ రాజయ్య గుప్తా, గౌరవ అధ్యక్షులు కోడూరు అంజయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, ఆలయ కమిటీ బృందం వెంకటేశం గుప్తా, కొత్త రమేష్ గుప్తా, కొమ్మ, రమేష్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



## నమాజ్కు కావాలి వజూ..!

*శారీరక శుభ్రత ముఖ్యం*

సంగారెడ్డి ప్రతినిధి, మార్చు 15( జనం సాక్షి ) : రంజాన్ మాసంలో ఉపవాసం చేసే ప్రతి ముస్లిం ఐదు సార్లు నమాజ్ చేయడం ముఖ్యం. ఉపవాసం ఉండి నమాజ్ చేయకుంటే.. రోజా స్వీకరణకు అనర్హం. దీంతో ప్రతి ఒక్కరూ ఈ నెలలో 5 పూటల నమాజ్ తో పాటు తరావీ నమాజ్ చేయాల్సి ఉంటుంది. జిల్లాలోని మసీ దులన్నీ.. ప్రార్ధనలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. చిన్నా.. పెద్దా పెద్దా తేడా లేకుండా నమాజ్ ఆచరిస్తున్నారు. నమాజ్ కు ముందు వజూ చేయాలన్నది అల్లాహ్ ఆదేశం. నమాజ్ తాళం వంటిదైతే.. వజూ తాళం చెవి లాంటి దని ప్రవక్తలు సూచించారు. శరీ రంలోని కొన్ని భాగాలను ఇస్లాం శాస్త్రం ప్రకారం పద్దతుల ను అనుసరించి నీటితో కడగడాన్ని 'వజూ' అంటారు. నమాజ్ కు ముందు చేతులు, కాళ్లను, ముఖం, కడగాల్సి ఉంటుంది.

**వజూ విధానం...**

'బిస్మిల్లా ఇర్రాహ్ మాన్ నిర్రహీమ్..' అని పఠించి సంకల్పం చేసుకుంటారు. కుడి, ఎడమ చేతులు, మోచేతులతో మూడుసార్లు శుభ్రంగా కడుగుతారు. మూడుసార్లు నోటి నిండా నీటిని తీసుకొని పుక్కిలిస్తారు. మూడు సార్లు ముక్కుతో నీటిని ఎక్కించి ఎడమచేత్తో శుభ్రంగా చీదుతారు. మూడుసార్లు ముఖం కడుగుతారు. తర్వాత మొత్తం తలను తడిసిన అరిచేతులతో చెవుల వెలుపల, లోపల తడివేళ్లతో ఒకసారిస్పర్శి స్తారు. చివరగా చీలమండలం వరకు మొదట కుడికా లిని, తర్వాత ఎడమ కాలును మూడుసార్లు కడగడం వజూ ఆచారం..



## శ్రీ కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి క్షేత్రంలో విశేష పూజలు



రామచంద్రాపురం, మార్చి 15 (జనం సాక్షి) పటాన్‌చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ ఎల్.ఐ.జి బస్‌స్టాప్ ప్రాంగణంలోని శ్రీ కార్యసిద్ధి పంచముఖ ఆంజనేయ స్వామి క్షేత్రంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఆదివారం శ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ, శ్రీ శ్రీ శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామిజీ వారి దివ్య సన్నిధిలో జరిగిన విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. భక్తులతో కలిసి పూజల్లో పాల్గొన్న వారు ఆలయ అభివృద్ధి మరింత వేగవంతం కావాలని కోరుకున్నారు. రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య యాదవ్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి భావంతో సేవలు నిర్వహించారు.

## మౌజం ఇమామ్లకు గౌరవ వేతనం పెంచాలి

### మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు లాయక్



శివ్వంపేట మార్చి 15 జనంసాక్షి : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే మౌజాంమ్, ఇమామ్లకు 12 వేల రూపాయల గౌరవ వేతనం పెంచి, ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ నాడు హామీ ఇచ్చి, అధికారంలోకి రాగానే హామీని మరిచిపోయిందని బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు, మాజీ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండీ లాయక్ విమర్శించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఇంతవరకు వారికి గౌరవ వేతనం పెంచలేదని ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాల్సిందిగా లాయక్ డిమాండ్ చేశారు. గత ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో హయంలో ప్రత్యక నిధులు కేటాయించి, మసీదులు, ఈద్గా వద్ద పరిశుభ్రత, కలర్ టెంట్, షామియానాలు, త్రాగునీరు సౌకర్యం కల్పించారని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం కూడా అదేవిధంగా కేటాయించాల్సిందిగా కోరుతున్నామని లాయక్ విజ్ఞప్తి చేశారు. అలాగే కెసిఆర్ హయంలో ముస్లింలకు రంజాన్ కిట్లు (దుస్తులు) ఇవ్వడం ఇచ్చారన్నారు. అయితే రంజాన్ పండుగ ఇంకా నాలుగు రోజులే ఉందని, అధికారులు వెంటనే స్పందించి ముస్లిం పేద ప్రజలకు రంజాన్ కిట్లు పంపిణీ కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలి డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పోలికపాడు గ్రామ సర్పంచ్

- పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే

రేవల్లి, మార్చి 16 (జనంసాక్షి) గోపాల్ పేట మండలంలోని పోలికేపహాడ్ గ్రామ పంచాయతీ ఇండిపెండెంట్ సర్పంచ్ బంగారయ్య, ఉప సర్పంచ్ జంపన్న, వార్డు మెంబర్లు, గ్రామానికి చెందిన 60 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి పోలికేపహాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన చేరిక కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పోలికేపహాడ్ సర్పంచ్ మాట్లాడుతూ పోలికేపహాడ్ గ్రామ అభివృద్ధికై, నేడు ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలందరికీ లబ్ది చేకూరుతుందని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బంగారయ్య,



ఉపసర్పంచ్ జంపన్నతో పాటు గోపాల్ పేట మండల ఇంచార్జ్ సత్యశిలా రెడ్డి వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమైక్య భవనం, స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన

నాగల్గిద్ద మార్చి 15 (జనం సాక్షి) నాగల్ గిద్ద మండల కేంద్రంలో మహిళా సమైక్య భవనం మరియు స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రధాన అతిథిగా పాల్గొని, అభివృద్ధి కార్యక్రమాలకు ఆదర్శంగా నిలిచారు.స్థానిక మహిళలు, గ్రామసభ సభ్యులు, అధికారులు, విద్యార్థులు మొదలైనవారు ఘనంగా పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ,మన నారాయణఖేడ్ నియోజకవర్గంలో మహిళా సాధికారతకు మహిళా సమైక్య భవనాలు కీలకం. ఈ భవనం ద్వారా మహిళలకు శిక్షణ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం విద్యార్థుల భద్రతను మరింత బలోపేతం చేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయి. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయక త్వంలో తెలంగాణలో మహిళలకు, పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోంది. ఈ రకమైన పనులు మండల అభివృద్ధికి మొదటి దశ. మీ అందరి సహకారంతో మన నియోజకవర్గం అభివృద్ధిగా జరుగుతుందని అని పేర్కొన్నారు. నాగల్ గిద్ద మండలానికి ఎస్సీ హాస్టల్ మరియు గురుకుల పాఠశాల మంజూరైనవని వాటిని కూడా త్వరలోనే శంకుస్థాపన చేస్తామని గ్రామాలలో ఎక్కడైనా నీటి సమస్యలు ఉండకూడదని ఉద్దేశంతో ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించి గ్రామలలో మరియు తాండలలో నీటి సమస్య ఉండకూడదని ఎమ్మెల్యే అధికారులకు సుచించామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు గ్రామ సర్పంచ్ లక్ష్మీ లక్ష్మణ్, శ్రీకాంత్ పిఎసిఎస్ మాజీ చైర్మన్, సంజు పాటిల్, గుండేరావు పాటిల్, మండలాధికారులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు మహిళా సంఘాల నేతలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్వచ్ఛ గోమారం

శివ్వంపేట మార్చి 15 జనంసాక్షి : మండల పరిధిలోని గోమారం గ్రామంలో ఆదివారం గ్రామ పంచాయతీ పాలక వర్గం ఆధ్వర్యంలో స్వచ్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ మాధవ రెడ్డి, సర్పంచ్ కుమ్మరి హైమావతి ఆంజనేయులు, ఉప సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్సింహా రెడ్డి, వార్డ్ సభ్యులు వేణుగోపాల్ రెడ్డి, కాముని శ్రీనివాస్, నాగరాజు యాదవ్, చిన్నపాపి స్వరూప సురేందర్, కొంతమంది యువకులు చీపురులు చేతబుని పలు ప్రధాన వీధుల గుండా స్వచ్ఛభారత్



నిర్వహించి, చెత్తా చెదారాలను తొలగిస్తూ, విధులను పరిశుభ్రం చేశారు.



## ఖేడ్ పర్యటనలో బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిని కలిసిన స్థానిక నాయకులు

నాగల్గిద్ద మార్చ్ 15 (జనం సాక్షి) నారాయణఖేడ్ నియోజకవర్గానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ వైస్సార్ సీపీ రాష్ట్ర యువత విభాగం అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిను స్థానిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నందు కలిసి ఆయనను ఆత్మీయంగా పలకరించారు. ఈ సమావేశంలో పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసు కుంటూ, యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనడం, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండి పని చేయడం వంటి అంశాలపై చర్చించారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి యువ నాయకులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని కూడా అభిప్రాయపడ్డారు. అలాగే ప్రాంతీయ అభివృద్ధి, యువతకు అవకాశాలు, సామాజిక సేవా కార్యక్రమాల ప్రాముఖ్యత వంటి విషయాలపై కూడా స్నేహపూర్వకంగా మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ప్రజల సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో జరిగి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులు ఉత్తమ లక్ష్యాలు ఎంచుకోవాలి : డిఇఒ



నంగునూర్, మార్చి 15, (జనం సాక్షి) ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులు ఉత్తమ లక్ష్యాలు ఎంచుకొని అందుకు తగిన విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని జిల్లా విద్యా అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు, శనివారం రాత్రి పాలమాకుల లో లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ ప్రిన్సిపల్ వర్గీస్ అధ్యక్షతన జరిగిన 15 వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక విద్యా గట్టి పునాది లాంటిది అని మంచి లక్షణాలు అలవర్చుకొని ముందుకు సాగాలని సూచించారు, ఎటువంటి వ్యసనాలకు బానిస కాకూడదని అని అన్నారు.

అనంతరం చిన్నారి విద్యార్థులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంత గానో ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి, రాజగోపాల్ పేట ఎస్ఐ తాండ్ర వివేక్, ట్రెస్మా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, స్కూల్ కరస్పాండెంట్ పబ్బోజు సత్యనారాయణ, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత ప్రతిఒక్కరికీ బాధ్యత

జడ్చర్ల, మార్చి 15 (జనంసాక్షి): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలమని, అది ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడలు, యువజన సర్వీసుల శాఖా మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆదివారం జడ్చర్ల ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పారిశుధ్య కార్మికులతో కలిసి ఆసుపత్రి





ఫ్లోరింగ్‌ను శుభ్రం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను మంత్రి అధికారులతో సమీక్షించారు. ప్రతి నెల ఆసుపత్రిలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయి, ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలు ఎలా ఉన్నాయనే విషయాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. గత నెలలో మొత్తం 79 ప్రసవాలు జరగగా, అందులో 57 సాధారణ ప్రసవాలు, 22 సి-సెక్షన్లు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉందన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయడం, సన్న రకం ధాన్యం పండించే రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇవ్వడం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందించడం వంటి హామీలను ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారత కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు కేటాయించడం వంటి చర్యలు చేపట్టినట్లు వివరించారు. రాష్ట్రంలో కనీసం ఒక కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఆసుపత్రిని లోతట్టు ప్రాంతంలో నిర్మించడం వల్ల వర్షాకాలంలో ఆసుపత్రి పరిసరాలు నీట మునుగుతున్నాయని మంత్రి విమర్శించారు. దీనికి పరిష్కారంగా త్వరలోనే ఆసుపత్రికి వెళ్లడానికి సరైన యాక్సెస్ రోడ్ ఏర్పాటు చేస్తామని, సమీపంలో ఉన్న డ్రైనేజ్ కాలువను పునర్నిర్మించి వరద నీరు రాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు ఆసుపత్రిలో తగిన సిబ్బందిని కూడా నియమిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. మందుల నిల్వలు, సిబ్బంది లభ్యతపై కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా వైద్య అధికారి డా.కృష్ణ, ఆసుపత్రి ఇన్చార్జ్ సూపరింటెండెంట్ అర్షదుల్లా, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచుల సంఘం మండల అధ్యక్షులుగా పోలే రాజు

శాలువతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పోలే రాజు మాట్లాడుతూ మండలంలోని పలు సమస్యలపై జనహృదయనేత అభివృద్ధి ప్రదాత స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. మద్దతు తెలిపిన గౌరవ ఉప-సర్పంచులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మద్దతు తెలిపిన .ఆయుబ్ పాషా - రేవల్లి.తిరుపతి - బాల్యలోక్యా తండ, జంగయ్య - గుడిగానిపల్లి, కొండల్ - గుండ్ల గుంటపల్లి, పోలే రాజశేఖర్ - జకినాలపల్లి, దుబ్బ భాగ్యరాణి- ఇప్పపహాడ్, శ్యామ్ గౌడ్ - జగబోయినపల్లి, అనిస్ బేగం- మాదారం, శ్రీనివాస్ రెడ్డి - నర్సంపల్లి, వెంకటస్వామి - రాచాలపల్లి, కవిత - తిమ్మన్న పల్లి ,శ్రీశైలం - రాంరెడ్డి పల్లి, తిరుపతయ్యా - బొమ్మరాసి పల్లి సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముగిసిన ఎల్లమ్మ తల్లి నాటక మహోత్సవం

- వేలాదిగా తరలివచ్చిన భక్తులు

రాయికోడు, మార్చి15, (జనం సాక్షి) మండల పరిధిలోని రాయికోడు చౌరస్తా చిమ్మాపూర్‌లో గత వారం రోజుల నుండి కొనసాగిన రేణుక ఎల్లమ్మ తల్లి నాటక మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించి ఆదివారం తెల్లవారు జామున ముగించారు. ఐదు రాత్రులు నాటక ప్రదర్శనను కొనసాగిం చారు. ప్రతిరోజు నాటకం వద్ద భక్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచుల తోపాటు ప్రజాప్రతి నిదులను, వివిధ గ్రామాల నాటక మండల సభ్యులను, శాలువ పూల మాలతో నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. రైకోడ్ మండల వీరశైవ లింగాయత్, లింగ బలిజ సంఘం అధ్యక్షులు కర్చల్ పవన్ కుమార్ తన కార్యవర్గ సభ్యులతో కలిసి నాటక మండలి పాత్రధారుల ఒదరిని శాలువాల పూలమాలతో సన్మానించి మహాత్మ బసవేశ్వరుని చిత్రపటాలను అందజేశారు. ఈ నాటకాన్ని



తిలకించేందుకు వివిధ గ్రామాల నుండి ప్రతిరోజు వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో నాటకం నేర్పిన మాస్టర్ మాందాపూర్ రాజుతోపాటు పలువురు మండలి సభ్యులు,చిమ్నాపూర్ గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీలో నిర్లక్ష్యం పరాకాష్ట

ప్రజలు భయపడుతూ వెళ్తున్నారు. ఇప్పుడు స్ట్రీట్ లైట్లు కూడా లేక పూర్తిగా చీకటి ఉంటే, కుక్కలు ఎదురైతే ప్రజలు తమ ప్రాణాలను ఎలా కాపాడుకోవాలి అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ నేషనల్ హైవేకు రెండు వైపులా ఉన్న షాపులు స్ట్రీట్ లైట్లు పనిచేస్తున్న సమయంలోనే కొన్నిసార్లు దొంగతనాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. మరి ఇప్పుడు ఇలా స్ట్రీట్ లైట్లు లేక చీకటిగా ఉన్నప్పుడు ఆ షాపుల భద్రత పరిస్థితి ఏమిటి? అనుకోకుండా ఏదైనా షాపు దొంగతనానికి గురైతే బాధ్యత ఎవరిది? ఆ షాపు యజమాని నష్టపోతే అతడిని ఎవరు ఆదుకుంటారు? అలాంటి సంఘటనలు జరగకూడదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్ట్రీట్ లైట్లు ఒకసారి రిపేర్ చేస్తే సాధారణంగా నెలలు, సంవత్సరాలు పనిచేయాలి. కానీ ఇక్కడ మాత్రం నెలలో నాలుగు--ఐదు సార్లు చెడిపోతున్నాయి. ఇన్ని సార్లు పని చేసినా సరిగా ఉండకపోవడానికి కారణం ఏమిటి? పని చేసే వర్కర్ల లోపమా? లేక సరైన మెటీరియల్ ఇవ్వకపోవడమా? ఇది నేషనల్ హైవే కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా? లేక మున్సిపల్ అధికారుల వైఫల్యమా? ప్రజల ప్రాణాలకు విలువ లేదా? ప్రజలు వేసిన ఓట్లతో ఎన్నికై ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్న పాలకులు ఈ సమస్యపై ఎందుకు దృష్టి పెట్టడం లేదు? ఈ నిర్లక్ష్యానికి అసలు కారణం ఎవరు? ఏదైనా పెద్ద ప్రమాదం జరిగిన తర్వాతే స్పందిస్తారా? వెంటనే స్ట్రీట్ లైట్లు సరిచేసి ప్రజల భద్రతను కాపాడాలని మక్తల్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అధిక ధరలకు సిలిండర్లను అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు తాజోద్దీన్**



నదాశివపేట మార్చు 15 (జనం సాక్షి)
వంట గ్యాస్ కొరతతో ప్రజలు ఇబ్బందులు పెడుతూ అధిక ధరలకు విక్రయిస్తున్న ఏజెన్సీ, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు తాజోద్దీన్ అన్నారు. ఆదివారం నదాశివపేటలో సిపిఐ పార్టీ ఆద్వర్యంలో వంట గ్యాస్ బ్లాక్ మార్కెట్ పై అధిక రేట్లకు సిలిండర్లను అమ్ముతున్న ఏజెన్సీలపై ,సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అందోజలన చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గనభ్యుడు తాజోద్దీన్ మాట్లాడుతూ. మోడీ నర్కార్ దూర దృష్టి లేకుండా దేశ ప్రతిష్టను అమెరికాకు తాకట్టు పెట్టారని ఆరోపించారు. నంగారెడ్డి, కొండావూర్, నదాశివపేటలోని గ్యాస్ ఏజెన్సీలు బ్లాక్ మార్కెట్లో సిలిండర్ను రూ 4వేల వరకు అమ్ముతు పేద ప్రజలను దోచుకుంటున్నారన్నారు. గ్యాస్ ఏజెన్సీల వలన ప్రజలు గ్యాస్ కోసం ఇబ్బందులు వడుతున్నారన్నారు. రెవెన్యూ అధికారులు ప్రజలకు సమయానికి గ్యాస్ కొరత లేకుండా చర్యలు చేవట్టలని డిమాండ్ చేశారు. బ్లాక్ మార్కెట్లో గ్యాస్ అమ్ముతున్న ఏజెన్సపై సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ కోరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు షఫీ అహ్మద్, పాండు, శంకరప్ప, ముస్తఫా, సాదిక్ అలీ, బిపాషా, గౌస్, దేవి తదితరులున్నారు.

## రంజాన్ మాసం పవిత్రమైనది

రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వనపర్తి పట్టణంలోని 19వ వార్డు కౌన్సిలర్ మురళి సాగర్ రావుల చంద్రశేఖర్ రెడ్డిని శాలువ తో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమములో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,ప్రధాన కార్యదర్శి గంధం. పరంజ్యోతి, 19వ వార్డ్ కౌన్సిలర్ సూగూరు మురళి సాగర్, జోహెబ్ హుస్సేన్, ప్రేమ్ నాథ్ రెడ్డి, ఫజల్,సయ్యద్.జహంగీర్,జాతృ నాయక్,ఎం.డి.గౌస్, అసద్, ముద్దుసార్, మంద. రాము, వహీద్, ఎం.డి. గఫూర్,బాలు నాయుడు,ఇంతియాజ్,మన్నెం, తదితరులు పాల్గొన్నారు.





## ముదిరాజ్ సంఘం భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే

రాజాపూర్, మార్చి 15(జనంసాక్షి) : మండల పరిధిలోని గుండ్ల పొట్లపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన నూతన భవనం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొని ముదిరాజ్ సంఘం భవనాన్ని ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ , గుండ్ల పొట్లపల్లి సర్పంచ్ మాసయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గోవర్ధన్, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్, శ్రీనివాస్ నాయక్, సంఘం సభ్యులు నర్సింలు,శ్రీశైలం, శంకరయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ బ్రిడ్జి వద్ద వ్యక్తి మృతదేహం



కృష్ణ, మార్చి 15 (జనం సాక్షి ): మండలం గుడేబల్లూర్ శివారులోని 167 కృష్ణ బ్రిడ్జి వద్ద ఆదివారం ఉదయం ఒక మగ శవం పడి ఉందని గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి చూడగా అట్టి వ్యక్తిని రెండు రోజుల క్రితం మాగనూరులో స్పృహ తప్పి పడిపోయి ఉండగా పోలీసులు నీరు ఇచ్చి స్పృహలోకి తెచ్చిన జక్లేర్ వాసి నల్లి నాగప్ప గా గుర్తించి మృతుడి బంధువులకు సమాచారం ఇచ్చినారు. మృతుడి సోదరుడు నల్లి కూర్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కృష్ణ ఎస్సై నవిద్ తెలిపినారు.

# పిల్లల ఈత సరదా తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగల్చవద్దు

### - జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 15 (జనం సాక్షి ): పిల్లలకు ఒంటిపూట బడులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఈతకు వెళ్లే పిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు సూచించారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే పిల్లల ఈత సరదా



ప్రమాదంగా మారే అవకాశం ఉందన్నారు. పిల్లలకు నీటి లోతు తెలియకపోవడం వల్ల జారి నీటిలో పడిపోయే ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఒకవేళ పిల్లలకు ఈత నేర్పించాలని అనుకుంటే తల్లిదండ్రులు లేదా పెద్దల పర్యవేక్షణలోనే నేర్పించాలని సూచించారు. ఏదైనా ప్రమాదం జరగకముందే జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. పిల్లల సరదా తల్లిదండ్రులకు జీవితాంతం మిగిలే విషాదంగా మారకూడదని అన్నారు. గ్రామాల్లోని బావులు, చెరువుల వద్ద భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు, గ్రామస్తులు అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని చదువు లేదా ఇతర మంచి విషయాలు నేర్పించాలని ఆయన సూచించారు.

# జ్ఞాన సముపార్జన కోసమే భీమ్ దీక్షలు : కౌన్సిలర్ మబ్బు రామరాజు

### - సీనియర్ స్వేరో దుబ్బ నాగేష్



కల్వకుర్తిరూరల్,మార్చ్ 15,(జనంసాక్షి)::-జ్ఞాన సముపార్జన లక్ష్యంగా చేపడతారని కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్ మబ్బు రామరాజు పేర్కొన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి లో జరిగే స్వేరో భీమ్ దీక్ష ప్రారంభోత్సవానికి కల్వకుర్తి నుండి స్వేరొ నాయకులు తరలి వెళ్లారు. కౌన్సిలర్ రామరాజు పేరు నాయకులకు జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ స్వేరో దుబ్బ నాగేష్ తో కలిసి రామరాజు మాట్లాడుతూ బహుజన జాతి బిడ్డలు ఆత్మ గౌరవ బావుటా ఎగరవేయాలని అన్నారు. అక్షరమే ఆయుధంగా ఆకాశమే హద్దుగా వేరోలు తీసుకు వెళ్లాలని వారు సూచించారు. అక్షరం ఆర్థికం ఆరోగ్యానికి దూరంగా ఉన్న బహుజన జాతి బిడ్డలకోసం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిరంతరం బుక్ చేస్తున్నారని మబ్బు రామరాజు అన్నారు.

మహనీయుల ఆశయ సాధనకు భీమ్ దీక్ష...దుబ్బ నాగేష్

మార్చ్ 15 నుండి ఏప్రిల్ 14 వరకు నెల రోజులపాటు స్వేరో లు జెండా భీమ్ దీక్షా కార్యక్రమం నిర్వహిస్తారని సీనియర్స్ స్వేరో దుబ్బ నాగేష్ పేర్కొన్నారు. సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మహనీయుల ఆశయ సాధన కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జీరో నాయకుడు బాల జంగయ్య, హనుమకొండ వెంకటయ్య, ముక్తాల బాలయ్య, దార పాండు, పవన్,శ్రీశైలం,తేజ నవీన్ బాణావత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై శాసనసభలో ప్రస్తావించాలి

### వేతన సవరణ ఉత్తర్వులు జారీ చేయాలలి

### ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లకు వినతిపత్రాలు

### తపస్ జిల్లా అధ్యక్షులు దత్తాత్రి



సంగారెడ్డి, మార్చు 15( జనం సాక్షి ) జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు / ఎమ్మెల్సీ లకు వినతిపత్రాలు సమర్పణ ఉద్యోగ , ఉపాధ్యాయుల, ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరి ష్కారం కోసం రాబోయే శాసనసభ, శాసన మండలి సమావేశాల్లో ప్రస్తావించాలని తపస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దత్తాత్రే, సుధాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తపస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ , పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కరీంనగర్, మెదక్ నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి కి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2023 జూలై నుండి అమలు కావాల్సిన కొత్త పి ఆర్ సి నివేదికను తెప్పించి వేతన సవరణ ఉత్తర్వులు జారీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న 5 విడతల కరువు భత్యాలను ( డి ఎ ) వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా నిలిచిపోయిన సుమారు రూ. 8,000 కోట్ల ఉపాధ్యాయ, ఉద్యోగ బిల్లులను, రూ. 2,000 కోట్ల సిపిఎస్ నిధులను వెంటనే క్లియర్ చేసేలా చొరవ చూపాలని కోరడం జరిగిందన్నారు. పై అంశాలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారని వారు తెలిపారు. తపస్ జిల్లా అధ్యక్షుడు కె. దత్తాత్రి, ప్రధాన కార్యదర్శి కె. సుధాకర్, రాష్ట్ర కోశాధికారి భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి రమేష్, రాష్ట్ర ఆడిట్ విభా గం కో-కన్వీనర్ విజయ్ కుమార్, రాష్ట్ర బాధ్యులు నరసింహులు, జిల్లా కోశా ధికారి తుక్కప్ప, పటాన్‌చెరు డివిజన్ అధ్యక్షులు పెంట్యా నాయక్, జిల్లా బాధ్యులు కృష్ణ, వివిధ మండలాల బాధ్యులు మల్లయ్య స్వామి,రాములు, రమేష్ నాయక్, నవీన్, ప్రశాంత్, ప్రశాంత్ కుమార్, శ్రీవర్ధన్ , రాజేశ్, నారాయణ , శేషాద్రి పాల్గొన్నారు.



# ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

### సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్



వెల్దండ మార్చి 15 ( జనంసాక్షి ) : మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో ఆదివారం వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుండి వందల సంఖ్యలో ప్రయాణికులు వస్తుంటారని, వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేశామని సర్పంచ్ తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో న్యూ పీపుల్స్ ఆస్పత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో వైద్య సేవలు మెరుగుగా అందించి, ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వైద్య శిబిరంలో భాగంగా ఉచిత ఆరోగ్య పరిచర్య నిర్వహించి, అవసరమైన ఉచిత మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్సమోని శ్రీను ముదిరాజ్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ,వార్డు సభ్యులు పురుషోత్తం చారి, సిరిసనగండ్ల శేఖర్ గోసుల కొండయ్య, రంగనాథం, మసిగుండ్ల వెంకటేష్, గుద్దేటి కిష్టాల్, ముదిగొండ రమేష్, మారేపల్లి శ్రీను, రేవల్లి మానస రాజు, రాఘవరెడ్డి, నాయకులు భయ్య మల్లయ్య, ద్యాప వెంకట్ రెడ్డి, క్యాసారపు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# "డ్రగ్స్ రహిత తెలంగాణా - మన అందరి ధ్యేయం"

### - కొల్చారం ఎస్సై మహమ్మద్ మొహీనుద్దిన్

కొల్చారం, మార్చ్ 15, జనం సాక్షి : కొల్చారం మండలం లోని వరిగుంతం గ్రామంలో కొల్చారం ఎస్సై మహమ్మద్ మోహినుద్దీన్ డ్రగ్స్ రహిత తెలంగాణ మన అందరి ధ్యేయం అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రజా ప్రదేశాల్లో అవగాహన సమావేశాలు నిర్వహిస్తూ, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. యువత మంచి మార్గంలో నడిచేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి పనిచేయాలని కొల్చారం ఎస్సై తెలిపారు.



# జాతీయ సమైక్యతా శిబిరానికి తారా కళాశాల విద్యార్థి





ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ

సంగారెడ్డి, మార్చు 15( జనం సాక్షి ) కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా కర్ణాటకలోని కర్ణాటక విశ్వవిద్యాలయం, ధార్వాడ్ లో నిర్వహిస్తున్న జాతీయ సమైక్యతా శిబిరానికి సంగారెడ్డి తారా కళాశాలకు చెందిన గీత బి ఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎంపిక కావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. యువతలో జాతీయ సమైక్యతను, భిన్నత్వంలో ఏకత్వ భావనను పెంపొందించడానికి కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ దేశంలోని వివిధ రాష్ట్రాలలో జాతీయ సమైక్యత శిబిరాలను నిర్వహిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రము నుండి కర్ణాటక రాష్ట్రంలో నీ ధార్వాడ్ విశ్వవిద్యాలయంలో ఈనెల 11 నుండి 17వ తేదీ వరకు జరుగుతున్న జాతీయ సమైక్యతా శిబిరానికి తమ కళాశాల విద్యార్థిని గీత శిబిరంలో పాల్గొంటున్నారని తెలిపారు. తెలంగాణ నుండి బయలుదేరిన పదిమంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల బృందంలో ఉమ్మడి మెదక్ జిల్లా నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని, అందులో తమ కళాశాలకు చెందిన విద్యార్థిని ఎంపిక కావడం గర్వకారణమని తెలిపినారు. ఈ జాతీయ సమైక్యతంలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రదర్శిస్తూ తెలంగాణకు మంచి గుర్తింపును తెస్తున్నారని, అదేవిధంగా వివిధ రాష్ట్రాల ప్రదర్శించే సంస్కృతి సాంప్రదాయాలు ,భాష, ఆచార వ్యవహారాలను తెలుసుకుంటారని అన్నారు. దీనివల్ల యువతలో సమైక్యత భావము పెంపొంది తామంతా భారతీయుల మేనని, సమైక్యంగా జీవించాలని, అదే విధంగా భారతీయ సంస్కృతిని విశ్వవ్యాప్తం చేయాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. తమ కళాశాల విద్యార్థిని ఎంపిక చేసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ చైర్మన్, వైస్ ఛాన్సర్ కుమార్ , ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సిహెచ్ వెంకటేశ్వర్లు కు ప్రిన్సిపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు అధ్యాపక బృందము పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేలందరికీ డ్రగ్స్ టెస్టులు చేయించాలి

**జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**

**ముందుగా నేనే రక్త పరీక్షకు సిద్ధం**

**మొయినాబాద్ ఫామ్ హౌస్ నిందితులను కఠినంగా శిక్షించాలి**

**ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే విజ్ఞప్తి**



జడ్చర్ల, మార్చి 15 (జనంసాక్షి): ప్రజా ప్రతినిధులు సమాజానికి బాధ్యతాయుతంగా, ఆదర్శప్రాయంగా ఉండాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. అసెంబ్లీకి వచ్చే ఎమ్మెల్యేలందరికీ డ్రగ్స్ పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ పరీక్షలకు సంబంధించి అందరికంటే ముందుగా తానే రక్త పరీక్ష చేయించుకుంటానని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రకటించారు. డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్‌గా తేలిన వారిని అత్యంత కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. మొయినాబాద్‌లోని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్ హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ ఉదంతంపై ఆదివారం జడ్చర్లలో మీడియాతో మాట్లాడిన అనిరుధ్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆ పార్టీలో ఐదుగురికి డ్రగ్స్ పాజిటివ్‌గా తేలడం, ఇతరుల లైసెన్స్‌డ్ గన్‌లతో కాల్పులు జరపడం చూస్తుంటే నిందితులకు చట్టం అంటే భయం లేదని అర్థమవుతోందన్నారు. డ్రగ్స్ సేవించిన వారికి పడే శిక్ష చూసి ఇతరులు ఎవరూ అటువైపు వెళ్లాలనే ఆలోచన కూడా చేయకూడదని, అంతటి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులు, న్యాయవ్యవస్థకు విజ్ఞప్తి చేశారు. సిగరెట్లు, మద్యం కంటే డ్రగ్స్ మహమ్మారి సమాజానికి అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల మున్సిపాలిటీ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన పారిశుద్ధ్య కార్యక్రమంలో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, రోగులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యాన్ని నిరంతరం పాటిస్తూ, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఆయన వివరించారు. నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం తాము నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు.

# నిరుపేద విద్యార్థి చదువుకు అండగా నిలిచిన మల్లేష్ యాదవ్






వెల్దండ మార్చి 15 ( జనంసాక్షి ) : వెల్దండ మండలం లోని గుండాల గ్రామ పంచాయతీ కి చెందిన మల్లేష్ యాదవ్ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట ప్రకారం గుండాల గ్రామానికి చెందిన ఏకుల అంకిత ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థిని కలుసుకుని ఆమె పరిస్థితిని తెలుసుకుని చలించిపోయారు.తన స్నేహితురాలి లాప్‌టాప్‌ను ఉపయోగించి చదువుకుంటున్నానని, తనకు స్వంతంగా లాప్‌టాప్ లేదని ఆ విద్యార్థిని తెలియజేయడంతో మల్లేష్ యాదవ్ చలించిపోయాడు.

అప్పుడు విద్యార్థి మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి కుటుంబం బాగుపడాలనే ఉద్దేశంతో ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 100 రోజులు గడవకముందే ఆ విద్యార్థినికి లాప్‌టాప్ అందించడం జరిగింది.ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ ఒక నాయకుడు ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, వారికి సలహాదారుగా ఉండాలి. నాయకుడు ప్రభుత్వం మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచినప్పుడు మాత్రమే అతను నిజమైన నాయకుడు అవుతాడు. ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు ఆ విద్యార్థినికి లాప్‌టాప్ అందించడం చాలా ఆనందంగా ఉందని మల్లేష్ తెలియజేశారు. అదేవిధంగా అడిగిన వెంటనే నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రాం శ్రీనివాసులు సార్ గారు సానుకూలంగా స్పందించి, నిరుపేద విద్యార్థినికి అండగా నిలిచినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.దీనికి సహకరించిన లవ కుమార్ కు కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.గుండాల గ్రామ ప్రజల ఆశీర్వాదం ఉండి వారి అండదండలతో ముందు ముందు రాబోయే రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేస్తానని మల్లేష్ యాదవ్ తెలియజేశారు.

# సీసీ రోడ్ల పనులు ప్రారంభించిన పర్యాటక అధికారి నరసింహా

**- మంత్రి జూపల్లి సహకారంతో కల్వరాల గ్రామంలో అభివృద్ధి పనులు**



వీపనగండ్ల మార్చి 16 (జనం సాక్షి ) వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో జిల్లా పర్యాటక అధికారి కల్వరాల నరసింహ, గ్రామ సర్పంచ్ బండారు రాముడు సిసి రోడ్ల నిర్మాణ పనులు పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అన్ని రంగాలలో అభివృద్ధి కావడానికి సహకరిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తడకల రంగమ్మ వెంకట రాజయ్య, వార్డు సభ్యులు, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ నరసింహ, అఖిల్ పాషా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ ఆదర్శప్రాయుడు కాన్సిరాం



వెల్దండ మార్చి 15 (జనంసాక్షి) : అందరికీ ఆదర్శప్రాయుడు కాన్సిరాం అని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా బాధ్యులు పకాడి శశి కుమార్, మాచర్ల సురేష్, రాజులు అన్నారు. ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో వారి ఆధ్వర్యంలో ఆదివారం మాన్యవర్ కాన్షిరం 92వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో అట్టడుగు వర్గాలకు అంబేద్కర్ చూపిన దారి దిక్సూచి అయిందన్నారు. అంబేద్కర్ ఆశయాన్ని ఆచరణలో పెట్టిన మహోన్నత వ్యక్తి కాన్సిరాం అని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను ఏకం చేసి బహుజన సమాజాన్ని నిర్మించాలన్నదే కాన్సీరామ్ ధ్యేయమని, తెలంగాణలో బహుజన రాజాధికారం కోసం విశారదన్ మహారాజ్ అహర్నిశలు పోరాడుతున్నాడని ఆయనకు యువతి యువకులు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శేఖర్, పోలే అంజయ్య, అశోక్, రమేష్ , దేవేందర్, శ్రీను, శశి కుమార్, దాసరి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఉప్పల ట్రస్ట్ ఆర్థిక సాయం

వెల్దండ మార్చి 15 (జనంసాక్షి) : వెల్దండ మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామానికి చెందిన సాల్వాది లక్ష్మయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ.. ఆదివారం ఉదయం మరణించారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి నాయకుల ద్వారా రూ. 3 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిద్దగోని రమేష్ గౌడ్, కొప్పుల రవి గౌడ్, గునుగంటి తిరుపతి, నాగరాజు, మల్లేష్, డీలర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.





## మిత్రుని కుటుంబానికి అండగా...

మక్తల్, మార్చి 15 (జనంసాక్షి) : మక్తల్ పరిధిలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన దండు చెన్నారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి, వారిలో భరోసా నింపేందుకు పాత మిత్రులు మానవత్వాన్ని చాటుకున్నారు. 2004–05 ఎస్ఎస్సి బ్యాచ్‌కు చెందిన చెన్నారెడ్డి అకాల మరణం వారి స్నేహితులను తీవ్రంగా కలిచివేసింది. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనే సంకల్పంతో అదే బ్యాచ్‌కు చెందిన మిత్రులంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ఈ క్రమంలో మరణించిన మిత్రుని నివాసానికి చేరుకున్న స్నేహితులు, బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం తమ వంతు సహాయంగా సేకరించిన రూ. 50వేలు నగదును చెన్నారెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద సమయంలో అండగా నిలిచిన స్నేహితుల చొరవను పలువురు అభినందించారు. స్నేహం అంటే కేవలం సరదాగా గడపడమే కాదని, కష్టాల్లో ఉన్నప్పుడు ఒకరికొకరు తోడుగా నిలవడమే నిజమైన బంధమని ఈ సందర్భంగా వారి పదవ తరగతి బృందం చాటిచెప్పారు.

## రైతు భరోసా నిధుల విడుదలపై హర్షం

సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ధన్యవాదాలు

జడ్చర్ల, మార్చి 15 (జనంసాక్షి): రాష్ట్ర రైతుల సంక్షేమాన్ని కాంక్షిస్తూ రైతు భరోసా నిధుల విడుదలకు నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతూ ఈ



నెల 22న సిద్దిపేట జిల్లా నర్మెట్ట నుంచి తొలి విడతగా రూ.3,590 కోట్లు విడుదల చేయడం రైతులకు గొప్ప ఊరటనిచ్చే నిర్ణయమని పేర్కొన్నారు. మొత్తం మూడు విడతల్లో ఏప్రిల్ నెలాఖరు వరకు సుమారు రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయని వెల్లడించారు. సాగుకు కీలక సమయంలో ఆర్థిక భరోసా కల్పిస్తున్న ప్రభుత్వ నిబద్ధతను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.

## గ్రామ దేవతల గుడుల నిర్మాణం కోసం దాతలు ముందుకు...

శ్రీరంగాపూర్ మార్చి 15 జనం సాక్షి : శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో గ్రామ పెద్దల సమక్షంలో గ్రామ దేవతల గుడుల నిర్మాణం కోసం గ్రామంలో ఆదివారం రోజున గ్రామ పెద్ద మనుషులందరూ సమావేశం నిర్వహించి, గ్రామ దేవత గుడుల నిర్మాణం పై చర్చించి గుడుల నిర్మాణానికి కావలసిన ఆర్థిక సహాయాన్ని అందించేందుకు ముందుకు వచ్చిన పెద్దలు మార్క రాజేందర్ ప్రసాద్ మాజీ డిసిసిబి అధ్యక్షులు, జెడ్పిటిసి ఒక లక్ష రూపాయలు నగదును అందజేస్తానని, ఆర్ కృష్ణ రాజు ఈశ్వరమ్మ గుడులకు సరిపడా స్టైల్స్ ను అందిస్తానని, ముంత మద్దిలేటి గ్రామ సర్పంచ్ గుడులకు సరిపడా సిమెంట్ను ఇస్తానని, కళ్యాణకారి భాజా వారి తండ్రి గారి జ్ఞాపకార్థం గూడులకు సంబంధించి ఐరన్ ఇస్తానని, ఆర్ పృథ్వీరాజ్ గుడులకు సంబంధించినటువంటి మొత్తము ఇసుకను అందిస్తానని, జెట్ పర్వతాలు వాళ్ల తల్లి పేరు జ్ఞాపకార్థం గుడులకు సంబంధించిన పెయింట్ ను అందిస్తానని తెలియజేశారు. ఇట్టి గుడుల నిర్మాణానికి అయ్యే ఖర్చులను ఇస్తామని ముందుకు వచ్చిన దాతలందరికీ గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇసుక టిప్పర్ .. ఠాణాకు తరలింపు

పాపన్నపేట, మార్చి 15 (జనంసాక్షి) : ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఓ టిప్పర్‌ను ఆదివారం పట్టుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మెదక్ నుంచి బొడ్మట్ పల్లి వైపు ఇసుక తరలిస్తున్నారన్న ముందస్తు సమాచారంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. పాపన్నపేట గ్రామ శివారులో టిప్పర్‌ను స్వాధీనం చేసుకుని ఠాణా కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

## మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

చేర్యాల(జనంసాక్షి) మార్చి 15 : చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన దొమ్మాట రాకేష్ ఇటీవల ప్రమాదంలో మృతిచెందాడు. మృతుని సోదరుడు శేఖర్ స్నేహితులు ఆదివారం వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి రూ. 9వేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంత చిన్న వయసులో రాకేష్ ప్రమాదశవాత్తు మృతి చెందడం బాధాకరం అని, భవిష్యత్తులో కూడా వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భూమని బాబు, భూమని మహేందర్, జంగిటి శ్రీకాంత్, జంగిటి ప్రసాద్, బందరుకంటి సురేష్, కాత ప్రశాంత్, జంగిటి శ్రీనివాస్, ఏలూరి రాజేందర్, గోనెపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

జనం సాక్షి నార్సింగి మార్చి 15

రాబోయే మూడు సంవత్సరాలలో జిల్లా లోనే నార్సింగి గ్రామాన్ని అభివృద్ధి లో తొలి స్థానంలో నిలుపుతామని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నార్సింగి పట్టణ కేంద్రంలోని 5, 10, 13 వార్డులలో ఎన్ ఆర్ ఈ జీ ఎస్ లో మంజూరు అయిన 25 లక్షల సీసీ రోడ్ల నిర్మాణం పనులకు సర్పంచ్ ఆకుల సుజాత మల్లేశ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది నార్సింగి కు దాదాపు 90 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం తో పాటు 96 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి నిర్మాణం చేపడుతున్నామని, ఇప్పుడు 25 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. పట్టణానికి ఇంకా నిధులు అవసరమున్నాయని, చెరుకు శ్రీనివాస్ రెడ్డి కృషి చేసి నిధులను మంజూరు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యెన్నం రాజేందర్ రెడ్డి, వార్డు సభ్యులు కందరి నవీన్, జీవిత రాజు, ఆటో జానీ, కటికే రాజేందర్, ఆకుల నరేష్, బాచి స్వామి, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేశ్ గౌడ్, నాయకులు బక్కన్నగారి సంపత్ రెడ్డి, బాలరాజు గౌడ్, రాజేష్, జహీర్ , స్వామి తదితరులు పాల్గొన్నారు.





## పారిశుధ్య కార్మికులకు ఘన సన్మానం

వెల్దండ మార్చి 15 (జనంసాక్షి) : ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల గ్రామపంచాయతీలో విధులు నిర్వహించే పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, చెర్కూర్ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్, పలుగు తండా సర్పంచ్ రమేష్ నాయక్, అజిలా పూర్ సర్పంచ్ సిద్దగోని రమేష్ గౌడ్ మరియు ఆయా గ్రామ సర్పంచులు పారిశుధ్య కార్మికులను ఆదివారం శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరంతరం గ్రామ పారిశుధ్యం పైన దృష్టి సారించి గ్రామంలో మొదటి మెట్టుగా నిలిచి ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా చూసుకునే నా హృదయాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచులు శ్రీను ముదిరాజ్, కొండల్, అనితా పంతు నాయక్, వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖేడ్‌లో ఘనంగా కాన్షీరాం జయంతి

నారాయణఖేడ్: మార్చి 15 (జనం సాక్షి)

బహుజన ఉద్యమ పితామహుడు మన్య శ్రీ కాన్షీరాం జయంతి సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. నారాయణఖేడ్ నియోజకవర్గం అధ్యక్షులు అనుముల తుకారం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు బోర్గి భీమన్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో బహుజనులు సుమారు 85 శాతం ఉన్నప్పటికీ ఇంకా పూర్తి స్థాయిలో రాజ్యాధికారాన్ని సాధించలేకపోతున్నారని అన్నారు. బహుజనులందరూ ఐక్యంగా ఉంటేనే రాజ్యాధికారం సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు. మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లి సామాజిక న్యాయం సాధన కోసం నిరంతరం పోరాటం కొనసాగించాలని తెలిపారు. జీవితం మొత్తం బహుజన సమాజ అభ్యున్నతికి అంకితం చేసిన మహనీయుడు కాన్షీరాం అని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ బహుజన సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నారాయణఖేడ్ ఉపాధ్యక్షులు మైత్రి సాయిలు, అంబేద్కర్ భవనం ఇంచార్జ్ బీమాసేన, దళిత నాయకులు ప్రదీప్, రజక సంఘం జిల్లా ప్రెసిడెంట్ ప్రశాంత్ నాయకులు, బహుజన నాయకులు బహుజన సమాజ ప్రతినిధులు పాల్గొని కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు నివాళులర్పించిన మాజీ డిప్యూటీ స్పీకర్

మెదక్, మార్చి 15 (జనం సాక్షి ): కొల్చారం మండలం రాంపూర్ సమీపంలోని జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో హవేలీఘనపూర్ మండలం బోగూడ భూపతిపూర్ గ్రామానికి చెందిన గోకని సాయ గౌడ్ మృతి చెందారు. ఈ ఘటన పట్ల మాజీ డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎం. పద్మ దేవేందర్ రెడ్డి తీవ్ర ద్రిగ్భ్రంతి వ్యక్తం చేశారు. ఆదివారం బోగుడ భూపతిపూర్ గ్రామానికి చేరుకొని గోకని సాయ గౌడ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన భార్య, తల్లిని పరామర్శించి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యుల బాధను చూసి పద్మదేవేందర్ రెడ్డి కూడా భావోద్వేగానికి గురయ్యారు. రోడ్డు ప్రమాదంలో సాయ గౌడ్ మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. అనంతరం సాయ గౌడ్, బూరుగుపల్లి అమృత్ గౌడ్ కుటుంబానికి చెరో 10,000/- చొప్పున రూ.20,000/- ఆర్థిక సహాయం చేశారు. వీరి వెంట నాయకులు రాఘవ రెడ్డి, జీవన్ రెడ్డి,యాదగిరి, లక్ష్మీపతి, అరవింద్, కుమార్, సంతూ, శ్రీశైలం, మ్యాకల సాయిలు, సాప సాయిలు, రాంచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.





## నరసింహ యాదవ్‌పై కేసు దురదృష్టకరం

### మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**జడ్చర్ల, మార్చి 15 (జనంసాక్షి):** ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్ సందర్భంగా నిరసన తెలిపిన జడ్చర్ల మున్సిపాలిటీ కావేరమ్మపేటకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు నరసింహ యాదవ్‌పై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కేసు నమోదు చేయడం అత్యంత దురదృష్టకరమని రాష్ట్ర క్రీడలు, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. ఆదివారం కావేరమ్మపేటలోని నరసింహ యాదవ్ నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ నరసింహ యాదవ్‌పై కేసు బనాయించడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. పార్టీ కోసం ప్రజల గొంతుకగా నిలబడిన నరసింహ యాదవ్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపిన వారిపై కేసులు పెట్టి భయపెట్టాలని చూడటం సరికాదని, ఇలాంటి చర్యలకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్లాక్ దందాకు తరలుతున్న పెట్రోలు



**రాజాపూర్, మార్చి 15(జనంసాక్షి) :** పెట్రోల్ బంకుల్లో డబ్బాల్లో పెట్రోలు పోయకూడదని నిబంధనను పక్కన పెట్టి ఏకంగా, దాదాపు యాభైలీటర్ల బ్యారల్లో పెట్రోలు, డీజిల్ నింపి బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారనే అనుమానం వ్యక్తం అవుతుంది. జాతీయ రహదారి 44 పై ఒక పెట్రోలు బంకు లో వాహనంలో డ్రమ్ముల్లో పెట్రోలు, డీజిల్ నింపుతున్న దృశ్యం చూసిన తరువాత, పెట్రోల్ బంకుల పై నిఘా అవసరమని, సామాన్యులకు లీటరు డబ్బాల్లో పెట్రోలు పోయకూడదని , నిబంధన ఇలా బ్యారల్లో నింపే వారికి వర్తించదా ? ఇలాంటి పెట్రోలు బంకు లపై చర్యలు అధికారులు తీసుకుంటారా లేదా అని వేచిచూడాల్సిందే.

## అనిరుధ్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం మీ అదృష్టం

### అనిరుద్ ధైర్యంగా పనిచేసే ఎమ్మెల్యే : మంత్రి వాకిటి శ్రీహరి



**మిడ్జిల్, మార్చి 15 (జనంసాక్షి) :** జడ్చర్ల నియోజకవర్గం ప్రజలు ధైర్యంగా పనిచేసే ఎమ్మెల్యేను గెలిపించుకోవడం తమ అదృష్టమని రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు ఆదివారం మిడ్జిల్ మండలంలోని బోయిన్పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ మంత్రి వాకిటి శ్రీహరి ఎమ్మెల్యేతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో విద్యుత్ సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఏ అభివృద్ధి పనులు కోరిన ముఖ్యమంత్రి వద్ద మాట్లాడి వెంటనే నిధులు మంజూరు చేస్తానని మంత్రి తెలిపారు గత ప్రభుత్వాల కాలంలో వరి పండిస్తే రైతులు ఇబ్బందులు పడే పరిస్థితి ఉండేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ కూడా అందజేస్తున్నామని మంత్రి తెలిపారు బోయిన్పల్లి ముదిరాజ్ సంఘం కమ్యూనిటీ భవనానికి నిధులు మంజూరు చేస్తానని అదేవిధంగా పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు సూచించారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు



కొంత క్లిష్టంగా ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా నిలపలేదని మంత్రి స్పష్టం చేశారు అనంతరం అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే అయిన తర్వాత 20013 కోట్లకు పైగా నిధులను నియోజకవర్గ అభివృద్ధికి తీసుకొచ్చామని తెలిపారు గృహ జ్యోతి సబ్సిడీతో పాటు సబ్ స్టేషన్లు ఇతర అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయల కేటాయించామని చెప్పారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు శశికళ రాజు రాములు శంకర్ నాయకులు వెంకటయ్య సాయిలు మల్లికార్జునరెడ్డి శివ అధికారులు తహసిల్దార్ ఎంపీడీవో ఆర్ఐ పలు శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సిసి రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా పాటించాలి

### బిజెపి నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



**ఊర్కొండ మార్చ్ 15 (జనంసాక్షి) :** మండలంలోని పలు గ్రామాలలో ఎంపీ నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్ల నిర్మాణాల్లో నాణ్యత పాటించాలని కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బిజెపి రాష్ట్ర నాయకులు జనార్దన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను బిజెపి రాష్ట్ర నాయకులు జనార్దన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల పురోగతిని అడిగి తెలుసుకొని నిర్మాణంలో ఎక్కడా రాజీ పడకుండా నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఎంపీ నిధుల వినియోగం, రోడ్డు నిర్మాణ నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం ఎంపీ నిధులతో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, ఈ పనుల వల్ల గ్రామస్తుల రవాణా కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు. నిర్ణీత కాల వ్యవధిలో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టరుకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లక్ష్మారెడ్డి, సందీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల తాగునీటి కష్టాలకు సమస్య పరిష్కారం

### కొత్త మోటార్ ప్రారంభించిన సర్పంచ్ అబ్దుల్ రషీద్



**ఊర్కొండ మార్చి 15, ( జనం సాక్షి ) :** ప్రజల సౌకర్యార్థం తాగునీటి సమస్య పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తున్నాని సర్పంచ్ అబ్దుల్ రషీద్ అన్నారు. ఊర్కొండ మండల పరిధిలోని ఊర్కొండపేట గ్రామ పంచాయతీ మొదటి వార్డు ప్రజల తాగునీటి కష్టాలకు గత కొన్ని రోజులుగా పాత మోటార్ పాడవ్వడంతో వార్డులో నీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం సర్పంచ్ దృష్టికి వచ్చింది. దీనిపై యుద్ధ ప్రాతిపదికన స్పందించిన గ్రామ పంచాయతీ నిధులతో కొత్త మోటార్‌ను మంజూరు చేయించి, ఆదివారం స్వయంగా దగ్గరుండి ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అబ్దుల్ రషీద్ మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. "గ్రామ ప్రజలకు కనీస అవసరాలైన తాగునీరు, విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా చూస్తామని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని" హామీ ఇచ్చారు. వార్డు అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. తమ నీటి సమస్యను గుర్తించి, తక్షణమే స్పందించి కొత్త మోటార్ ఏర్పాటు చేసిన సర్పంచ్ అబ్దుల్ రషీద్‌కు మొదటి వార్డు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సహదేవ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక

## మంత్రులు ఉత్తంకుమార్, కోమటిరెడ్డి, దామోదర్



**సంగారెడ్డి, మార్చ్ 15 (జనంసాక్షి) :** పవిత్రమైన రంజాన్ మాసం సోదరభావం, సహనం, పరస్పర గౌరవానికి ప్రతీక అని రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరుల కోసం ఆదివారం సంగారెడ్డి పట్టణంలోని మిలాద్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ... రంజాన్ మాసం ప్రేమ, శాంతి, సహకారం పెంపొందించే పవిత్రమైన కాలమని అన్నారు. ఉపవాస దీక్ష ద్వారా మనసును పవిత్రం చేసుకోవడం, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం ఈ పండుగ ప్రత్యేకత అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ముస్లిం సోదరుల అభ్యున్నతికి విద్య, ఉపాధి, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సామరస్యాలు నెలకొల్పడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్రంలో శాంతి, అభివృద్ధి కొనసాగాలని ఆకాంక్షించారు. ఇఫ్తార్ విందులో డిజిఐపిసి చైర్మన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్, జహీరాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ పటోళ్ల సంజీవరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



# కేటీఆర్, హరీష్ రావులు అభివృద్ధి నిరోధకులు

### టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి



**నంగునూరు, మార్చి 15 (జనంసాక్షి) :** కేటీఆర్, హరీష్ రావులు తెలంగాణా జాతి ద్రోహులని, మూసి అభివృద్ధి అడ్డుకుంటున్న అభివృద్ధి నిరోధకులని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ఫైర్ అయ్యారు .ఆదివారం నంగునూర్ విలేకరుల తో మాట్లాడుతూమూసి వల్ల నల్గొండ జిల్లా ప్రజలు ఫ్లోరోసిస్ వ్యాధులతో బాధపడుతుంటే.సీఎంరేవంత్ రెడ్డి నది ప్రక్షాళన చేసి జిల్లా ప్రజలకు కొత్త జీవితాన్ని ఇవ్వాలని,ఇదే సమయం లో గ్రేటర్ హైదరాబాద్ భారీ వర్షాలకు మూసినధి ఉగ్ర రూపం దాల్చి చదరఘాట్, మూసారంభాగ్, నార్సింగ్ తో పాటు మూసి పరివాహక ప్రాంతాలైనటోలిచౌక్, చంద్రయాణా గుట్ట, కర్వాన్, హైదర్గూడలో ఇళ్లలోకి వరద నీరు ఇబంధులను దూరం చెయ్యలని నడింకట్టి రేవంత్ రెడ్డి కాళ్లల్లో కట్టెలు పెట్టి ఆపాలని చూడడం దివాళా కోరుతనము అన్నారు.బిఆరెస్ అధికారం లో ఉన్న సమయం లో ఇబ్బందులు చూసిన సంగతి మర్చిపోయి భాద్యతగా పనిచేస్తున్న రేవంత్ రెడ్డి ని విమర్శించడం ఆకాశం మీద ఉమ్మడమే నని పేర్కొన్నారు. ప్రక్షాళన పనులు పూర్తిఅయితే కెసిఆర్ కుటుంబనికి వారి పార్టీ కి పుట్టగతులు ఉండవని వారి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నర్ధకంగా మారుతుందనే ఆందోళనతో కేటీఆర్, హరీశ్ లు దిగజారి అభివృద్ధికి అడ్డుతగులుతున్నారని మండిపడ్డారు.తామేం పాపం చేశామని ఫ్లోరోసిస్ వ్యాధితో నరకం అనుభవించా లంటూ నల్గొండ ప్రజలు హైదరాబాద్ ప్రజలు కన్నీరు కారుస్తున్నారని.. దీనికి కేటీఆర్, హరీశ్ లు సమాధానం చెప్పలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ నేతలకు హైదరాబాద్ నల్గొండ జిల్లా ప్రజల ఓట్లు కావాలి తప్ప..వారి బాధలు పట్టవా అని నిలదీశారు. తమ రాజకీయ స్వార్ధం కోసం మూసీ ప్రక్షాళనను అడ్డుకునే ప్రయత్నాలను మానుకొవాలని సూచించారు.ఇంత చెప్పిన వినకుండా హైదరాబాద్,నల్గొండ జిల్లా ప్రజల ఆరోగ్యవంతమైన జీవితం కోసం చేస్తున్న నది అభివృద్ధికి కేటీఆర్, హరీశ్ లు అడ్డ పడితే ప్రజలే, ఆ నదిలో పడేసి తొక్కుతారని హెచ్చరించారు.

# ఇఫ్తార్ విందులు శాంతి ప్రతీకలు

### మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్
### మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి
### మెదక్‌లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు





**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 15 (జనం సాక్షి ) :** ఇఫ్తార్ విందులు శాంతి ప్రతీకలని మెదక్ మాజీ ఎమ్మెల్యే ఎం పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మెదక్ మనకు పట్టణంలోని క్రీస్టల్ గార్డెన్ లో ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, మాజీ డిప్యూటీ స్పీకర్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మాదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి హాజరయ్యారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రంజాన్ మాసం శాంతి, సహనం, సేవాభావాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. సమాజంలో సౌభ్రాతృత్వం, సామరస్యం పెపొందించడంలో ఇఫ్తార్ విందులు ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ సర్వమత సమానత్వానికి కట్టుబడి ఉంటుందని, సామరస్య వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే తమ లక్ష్యమని, మైనారిటీ సోదరుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేసిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యం. దేవేందర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ లు మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిండ్ల ఆంజనేయులు, కో కన్వీనర్ కృష్ణ గౌడ్, కౌన్సిలర్ జుబెర్ అహ్మద్, ఖాజా సోహెల్ మోహిద్దీన్, గౌస్, రాజవ్వ,లలిత, స్వరూప,దీపక్ కుమార్, పల్లె రాణి, మైనారిటీ నాయకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు పనుల ప్రారంభం

మిడ్జిల్, మార్చి 15 (జనంసాక్షి) : మండలంలోని వాడ్యాల గ్రామంలో ఎంపీ. డీకే. అరుణ. సహకారంతో మంజూరైన సీసీ రోడ్ల పనులను ఆదివారం బిజెపి గ్రామ అధ్యక్షుడు కావాలి నరేష్. ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులతో కలిసి ప్రారంభించారు. బిజెపితోనే గ్రామ అభివృద్ధి సాధ్యమని. బిజెపి అభివృద్ధిలో ముందుంటుందని గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే గ్రామంలో ఉండే ప్రజలు అభివృద్ధి చెందాయని వివిధ పార్టీల నాయకులన్నారు. గ్రామంలోని అవసరమైన ప్రదేశంలో సిసి రోడ్లు ఎంపీ అరుణ సహకారంతో మరిన్ని మంజూరు చేయించుకుని గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నామని బిజెపి గ్రామ అధ్యక్షుడు నరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి చంద్రయ్య గౌడ్, ఉపసర్పంచ్ నాగరాజు, విజయ్ కుమార్, వెంకటేష్ గౌడ్, యాదయ్య, కృష్ణయ్య సుకుమార్, రాజు, వెంకటయ్య, మంగలి రాము, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## రంగంపేట గ్రామంలో కార్మికులకు సన్మానం



**కొల్చారం (జనంసాక్షి) :** కొల్చారం మండలంలోని రంగంపేట గ్రామంలో ఆదివారం పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం నిర్వహించినట్లు గ్రామ సర్పంచ్ అరిగే స్వర్ణలత విజయ్ కుమార్ తెలిపారు. స్వచ్ఛత సేవలు గ్రామంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సన్మానించారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో వారి పాత్ర చాలా ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్ట్రీట్ లైట్‌లను ప్రారంభించిన సర్పంచ్ పోతారబోయిన ఓజల్



**నంగునూర్ మార్చి15 (జనంసాక్షి) :** మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైట్ లను ఆదివారం నాడు గ్రామ సర్పంచ్ పోతరబోయిన ఓజల్ ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయడంతో గ్రామము విద్యుత్ కాంతులతో విరాజిల్లింది అన్నారు. గ్రామంలో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు అదేవిధంగా బాటసారులకు చీకటి ఉండకుండా సునాయసంగా ప్రయాణం చేసే అందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య ఉప సర్పంచ్ చంద్రం మాజీ ఏఎంసీ చైర్మన్ వేణు చక్రవర్తి వార్డు సభ్యులు పంగ రవి బొడ్డు రాజు. బస్వారాజు స్వామి వర్దోలు ఆంజనేయులు నాయకులు వేల్పుల ఐలయ్య గంగుల రవి శామంతుల కనకరాజు రేపాక రవీందర్ రెడ్డి రాకేష్ రాజ్ కుమార్ రాజు దామోదర్ రాములు ఆశయ్య లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.